RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 31 పేజీలు: 04 మంగళవారం 15 జులై 2025

# రేషన్ కార్డు.. పేదవాడి ఆత్మగౌరవం



మన సాక్షి గొంతుక డెస్క్ రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం.. గుర్తింపు.. ఆకలి తీర్చే ఆయుధమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు.పదేళ్లు అధికారంలో ఉన్నా పేదలకు రేషన్ కార్డు, సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన భారత రాష్ట్ర సమితి నేతలకు రాలేదు. మా ప్రభుత్వం 3.10 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తే రేషన్ దుకాణాల వద్ద బారులు తీరుతున్నారు. వ్యవసాయం దండగ కాదు.. పండగ అని గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చాం. దేశం తలెత్తుకునేలా వరి ధాన్యం ఉత్పత్తి చేస్తున్నాం. ప్రతిపక్ష పార్టీ నేతలు అధికారంలో ఉన్నప్పుడు గోదావరి నీళ్లు ఇవ్వలేదు.. ఇప్పుడు సీఎం వస్తే అడ్డుకుంటామంటున్నారు. గతంలో 3 రోజులు అవకాశమిస్తే తుంగతుర్తికి జలాలు తెస్తామన్నారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా దేవాదుల నుంచి నీళ్లు తేలేదు" అని రేవంత్ విమర్శించారు.

## విద్వేష ప్రసంగాలపై సుప్రీం అసహనం



మన సాక్షి గొంతుక డెస్క్ విద్వేష ప్రసంగాల కట్టడికి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే, అది భావ ప్రకటనా స్వేచ్ఛను ఉల్లంఘించకూడదని స్పష్టం చేసింది.వాక్ స్వాతంత్ర్య విలువను పౌరులు తెలుసుకోవాలని, ఇలాంటి వ్యవహారాల్లో సంయమనం పాటించాలని అత్యున్నత న్యాయస్థానం సూచించింది. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ శర్మిష్ఠా పనోలీపై ఫిర్యాదు చేసిన వజహత్ ఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.



## భయపెడుతున్న భవిష్యవాణి..

### నేను కన్నెర్ర చేస్తే చస్తారు

మన సాక్షి గొంతుక డెస్క్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారు ఘాటైన హెచ్చరికలు చేసింది. తను ఇప్పటికే ఎన్నోసార్లు చెప్పినా, ఐనా వినకపోతే నేను కనుక కన్నెర్ర చేస్తే చస్తారు అంటూ వార్నింగ్ ఇచ్చింది.ఈసారి దేశాన్ని కాపాడే బాధ్యత తనపైనే వున్నదనీ, అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని హెచ్చరించింది.
దేశంలో మరోసారి మహమ్మారి వచ్చే అవకాశం వుందనీ, అందువల్ల మిమ్మల్ని ముద్దుగా హెచ్చరిస్తున్నా. నాలుగు వారాల్లో నా ఎదుట కొంచెమైనా రక్తం చూపించండి. లేదంటే నేను ఊరుకోను అంటూ ఉజ్జయిని అమ్మవారు హెచ్చరికలు చేసింది.

## రష్యాకు ట్రంప్ వార్నింగ్

మన సాక్షి గొంతుక డెస్క్ రాబోయే 50 రోజుల్లో ఉక్రెయిన్‌తో కాల్పుల విరమణకు వ్లాదిమిర్ పుతిన్ అంగీకరించకపోతే రష్యాపై "తీవ్రమైన సుంకాలు" విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం వార్నింగ్ ఇచ్చారు.శాంతిని కోరుకుంటున్నానని చెప్పి, వెంటనే ఉక్రెయిన్‌పై దాడుల్ని చేస్తుండటంతో రష్యాపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు.రష్యాపై ఉక్రెయిన్ యుద్ధంలో మద్దతు ఇవ్వడానికి అమెరికా నాటోకు పంపే ఆయుధాలలో పేట్రియాట్ క్షిపణి వ్యవస్థలు, బ్యాటరీలు ఉంటాయని కూడా ట్రంప్ అన్నారు.





## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నాం

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీని నెరవేరుస్తుందని, ఈ దిశగా ఇప్పటికే అనేక చర్యలు చేపట్టిందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గాంధీ భవన్లో స్పష్టం చేశారు.బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీ అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయపరమైన అవకాశాలను వినియోగించుకొని కుల సర్వే నిర్వహించిందని తెలిపారు.



## కవిత త్వరలోనే కాంగ్రెస్‌లోచేరుతుంది

మన సాక్షి గొంతుక డెస్క్ తనపై తెలంగాణ జాగృతి జరిపిన దాడిని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా స్వాగతించలేదని.. కానీ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఇతర కాంగ్రెస్ పెద్దలు ప్రెస్ మీట్ పెట్టి మరీ కవితకు అండగా నిలిచారని.. ఇంతకన్నా దరిద్రం ఇంకేం ఉంటుందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీకి కల్వకుంట్ల కవితకు అనధికారిక ఒప్పందం నడుస్తుందని మల్లన్న ఆరోపించారు. ఇటీవల ముగ్గురు మంత్రుల ప్రమాణ స్వీకారం జరిగినప్పుడే కవిత సైతం మంత్రిగా ప్రమాణం చేసే అవకాశం ఉండేదని.. ఇది నిజమో కాదో కాంగ్రెస్ పెద్దలు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కవిత కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైందని జోస్యం చెప్పారు

## తెలంగాణ హైకోర్టు కొత్త సీజేగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ హైకోర్టు కొత్త సీజేగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ నియమితులయ్యారు. ఈ మేరకు కొలీజియం సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.ఇంతకు ముందు త్రిపుర హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ అపరేష్ కుమార్ పనిచేశారు. ఇక ప్రస్తుత తెలంగాణ హైకోర్టు తాత్కాలిక చీఫ్ జస్టిస్‌గా ఉన్న సుజయ్ పాల్‌ను కలకత్తా హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలిజియం సిఫార్సు చేసింది.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## ఎన్ పి ఆర్ డి మెదక్ జిల్లా నూతన కమిటీ ఏర్పాటు...

ఖిల్లా ఘనపూర్ మండల్ జులై 14(మనసాక్షి గొంతుక )ఎన్ పి ఆర్డి మెదక్ పట్టణ నూతన కమిటీ ఆదివారం కేవల్ కిషన్ భవన్ నందు ఏర్పాటు చెయబడింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా జాతీయ ప్రధాన కార్యదర్శి అడివయ్య విశిష్ట అతిధి గా జిల్లా అధ్యక్షులు యశోద గారు జిల్లా హౌజింగ్ అధ్యక్షుడు దుర్గగారు జిల్లా ఉపాధ్యక్షుడు యాదగిరి గారు ప్రత్యేక ఆహ్వానితులు గా సి ఐ టీ యు గౌరవ అధ్యక్షులు మల్లేశం గారు హాజరయ్యారు వీరి సమక్షంలో నూతన కార్యవర్గం ప్రకటించారు.నియామక పత్రాలను ఎన్ పి. ఆర్డి జాతీయ ప్రధాన కార్యదర్శి అడివయ్య గారుఅందజేశారుఎన్ పి ఆర్డి వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు సంతోష్ గారు అధ్యక్షురాలు శ్రీమతి వి సీత లత శ్రీదేవి గారుఉపాధ్యక్షులు - శ్రీ జి వెంకట్ కార్యదర్శి - శ్రీ సయ్యద్ మునీర్ సహాయ కార్యదర్శి - శ్రీ రఘు రమేష్కోశాధికారి - శ్రీ దుంకమిటీ సభ్యులు - శ్రీ యాదగిరి గారు పెంటోజీ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ప్రసంగించిన వక్తలు పట్టణ స్థాయి లో వికలాంగుల సమస్య లు పరిష్కారం హక్కుల సాధన పాలన వ్యవస్థ లో ప్రతినిధ్యం కోసం నూతన బాధ్యత లు స్వీకరించి న కార్యవర్గం చురుకుగా పని చెయ్యాలని సూచించారు నూతన కార్యవర్గం కార్యాచరణ ప్రణాళికరూపొందించి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వికలాంగుల సమస్య లను పాలకుల దృష్టికి తీసుకెళ్లలని ప్రసంగించారు.మెదక్. పట్ట ణంలో ఉన్న దివ్యంగుల సమస్య లు పెన్షన్ లు ఆసరా పథకాలువిద్య వైద్యహక్కులు సౌకర్యాల లభ్యత వంటి అంశాలపై ప్రతేకదృష్టి సారించాలని పేర్కొన్నారుఅందుకు అనుగుణంగా అవగాహనా సదస్సు లు సమావేశాలు నిర్వహించనున్నట్లు నూతన కమిటీ తెలిపింది ఈ సమావేశంలో రాష్ట్ర స్థాయి జిల్లా లో ఉన్న దివ్యంగులు పాల్గొన్నారు.



## తహసీల్దార్ కు వినతి పత్రం అందించిన మండల బీఆర్ఎస్ పార్టీ.



ముస్తాబాద్ మన సాక్షి గొంతుగా ప్రతినిధి గత బీఆర్ఎస్ ప్రభుత్వం మూడు సంవత్సరాల క్రితం ముస్తాబాద్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నిరుపేద నాంతబాద్ బాలలక్ష్మి కి ఇచ్చిన ఇల్లును తిరిగి వేరే వారికి ఇప్పించాలని చూస్తున్న కాంగ్రెస్ నాయకులు. కాబట్టి ఎమ్మార్వో కి, పంచాయతీ కార్యదర్శి కి బీఆర్ఎస్ పార్టీ పక్షాన వినతి పత్రం ఇవ్వడం జరిగింది.మూడు సంవత్సరాల క్రితం తమకు కేటాయించిన డబుల్ బెడ్ రూం ఇంటిలో నిరుపేద బీసీ కుటుంబానికి చెందిన నాంతబాద్ బాలలక్ష్మి నివాసం ఉంటున్నారు. గత సంవత్సరం ఆమె అనారోగ్యంతో చనిపోయింది. తల్లి మరణంతో ఇంటిలో కుమారుడు ఒక్కడే నివాసం ఉంటున్నాడు. ఆ ఇంటిని కాంగ్రెస్ నాయకులు వేరే వారికి ఇప్పించాలని ప్రయత్నం చేయడం బాధాకరమని నాయకులు అన్నారు. ఆ నిరుపేద కుటుంబానికి చెందిన సంజీవ్ వెంట బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అతని పక్షాన ఎంతటి పోరాటమైనా చేసి తనకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని మండల పార్టీ నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంల బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు , మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు యండి.సర్వర్ పాషా మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య మాజీ సర్పంచ్ గాండ్ల సుమతి గడిచెర్ల దేవయ్య , పట్టణ పార్టీ అధ్యక్షులు ఎద్దండి నర్సింహారెడ్డి మాజీ కో ఆప్షన్ అన్వర్ గూడూరి భరత్ గారు, రమేష్ రెడ్డి , కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ యూత్ మండల అధ్యక్షులు శీలం స్వామి బి ఆర్ ఎస్ నాయకులు తాళ్ల రాజు దొరగొల్ల బాలయ్యా యండి. జహంగీర్ గారు, కోడె శ్రీనివాస్ పల్లె సత్యం ముస్తాబాద్ సోషల్ మీడియా వారియర్ బద్దీపడిగె నందు,తదితరులు.



## రాజకీయ రిజర్వేషన్లు కల్పించినందుకు

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధితెలంగాణలో బీసీలకు 42% రాజకీయ రిజర్వేషన్లు కల్పించినందుకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్న ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి మా యొక్క కృతజ్ఞతలు ముస్తాబాద్ మండల కాంగ్రెస్ కమిటీ గూడెం కాంగ్రెస్ కమిటీ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి లింగంపల్లి ఎలా గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు తడిమేల బాలయ్య యూత్ గ్రామ శాఖ అధ్యక్షులు బందెల పరుశురాం అధ్యక్షులు సీనియర్ నాయకులు మండల కాంగ్రెస్ కార్యదర్శి ఓదెల శ్రీనివాస్



## శివాలయంలో శివలింగానికి జలాభిషేకం

జులై 14 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(యం)మండల కేంద్రంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ గుండెగాని ఐలయ్య ఆధ్వర్యంలోశివలింగానికి జలాభిషేకంనిర్వహించారు,వరుణ దేవుని కటాక్షం కోసం వర్షాలు సమృద్ధిగా కురవాలని రైతులు పాడి పంటలతో ఆనందోత్సవాలతో ఉండాలని, స్వామి వారికి పెద్ద ఎత్తున జలాభిషేకం చేసిన గ్రామ ప్రజలు,ప్రజాప్రతినిధులు మహిళలు,ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అఖిల పక్ష నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు,



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

జులై 14 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల పరిధిలో లింగరాజు పల్లి గ్రామం లో ఇటీవలే అకాల మరణం చెందినా భూషి మల్లయ్య కుటుంబాన్ని పరమర్శించినవైయస్సార్ ఫౌండేషన్ అధినేత ఎర్ర సోమిరెడ్డివారికుటుంబానికి అండగా ఉంటానని ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం చెప్పడం జరిగింది,వారి కుటుంబానికి ఆర్థికసాయంగా 10,000/-రూపాయలు అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,విద్యార్థి విభాగం నాయకులు,యువకులు,తదితరులు పాల్గొన్నారు,

## ఎంపీ మల్లు రవి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన....ఎం ఎల్ ఏ మేఘ రెడ్డి



ఖిల్లా ఘనపూర్ మండల్.జులై 14 (మన సాక్షి గొంతు క ):నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి గారి జన్మదినం సందర్భంగా వనపర్తి శాసనసభ్యుడు మేఘ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసారు హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ఎం పి. నివాసం వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఎంఎల్. ఏ పాల్గొన్నారు.ఉన్నత విద్యావంతుడు పిలిస్తే పలికే నాయకుడు తెలంగాణ ప్రణాళిక సంఘామ్ ఉపాధ్యక్షుడు నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు గావ్యవహారిస్తూ నిరుపేదలఅభివృద్ధి కి ఎల్లవేళలా కృషి చేసే మల్లు రవి గారు మరెన్నో పుట్టినరోజు వేడుకలు నిర్వహించు కోవాలని ఎ మ్మెల్యే ఆకాంక్షించారు కార్యక్రమంలో వనపర్తి మాజీ మున్సిపల్ కమిన్ కౌన్సిలర్ మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి పెబ్బేరు మండల నాయకులు రంజిత్ కుమార్, యాపర్ల రామిరెడ్డి, పెద్దమందడి మహేష్ కుమార్ మహేష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితపై తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు సరికాదు



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ హైదరాబాద్ బీసీల రిజర్వేషన్ ల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి జి విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో కూడా మీడియా సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా, ఒక జర్నలిస్టుగా ఉంటూ ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసి మహిళలను కించపరిచే విధంగా మాట్లాడినందుకు ఎమ్మెల్సీ కవిత, తెలంగాణ మహిళ లోకానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మల్లన్న ఎమ్మెల్సీగా తెలంగాణ శాసనమండలి చైర్మన్ అనర్హుడిగా ప్రకటించాలని కోరారు. ఇంతటి దిగజారుడు, నీచమైన మాటలను బహిరంగ సభలలో మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతిని పాడు చేస్తూ కవిత గౌరవాన్ని భంగపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని అడిగెందుకు వెళ్లిన జాగృతి నాయకులను భౌతికంగా దాడి చేయడమే కాకుండా కాల్పులు జరపడాన్ని తీవ్రంగా ఖండించారు.

## తీన్మార్ మల్లన్నపై దాడిని ఖండించిన కోట రాజు గౌడ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై, క్యూ న్యూస్ ఆఫీస్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, శంకర్‌పల్లి మండల మిర్జాగూడ గ్రామ మాజీ వార్డు సభ్యుడు కోట రాజు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా రాజు గౌడ్ సోమవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ జన జాగృతి పేరుతో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అనుచరులు చేసిన దాడి సరైంది కాదన్నారు. మల్లన్న వ్యాఖ్యల పట్ల ఏమైనా అభ్యంతరం ఉంటే చట్టపరంగా ఆయన్ను ఎదుర్కోవాలి. అంతేకాని ఇలా రౌడీ మూఖలతో దాడి చేయించడం హత్య రాజకీయాలన్నారు. మొన్న మహాన్యూస్ పై దాడి, ఆదివారం మల్లన్న పై, క్యూ న్యూస్ ఆఫీస్ పై దాడి చేయడం ప్రజాస్వామ్యం కాదని, కల్వకుంట్ల రాజ్యాంగాన్ని అనుసరిస్తామంటే నడవదని హెచ్చరించారు.



## కొత్తపల్లి కురుమ సంఘం అధ్యక్షుడిగా ఒగ్గు విష్ణువర్ధన్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి కొత్తపల్లి గ్రామ కురుమ సంఘం అధ్యక్షుడిగా ఒగ్గు విష్ణువర్ధన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శంకర్‌పల్లి మండల కురుమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటయ్య, ఉపాధ్యక్షుడు మోత్కుపల్లి అశోక్ సమక్షంలో కొత్తపల్లి గ్రామ కురుమ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. కొత్తపల్లి గ్రామ ఉపాధ్యాక్షుడిగా ఒగ్గు ప్రశాంత్, సోమని కుమార్, ప్రధాన కార్యదర్శిగా తుత్తూరు జంగయ్య, కార్యదర్శులుగా ఒగ్గు ప్రకాష్, మొండియాగు రాజేందర్, కోశాధికారిగా సోమని నందకిషోర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సంఘం సభ్యులకు బండమీది వెంకటయ్య నియామక పత్రాలు అందజేశారు. వెంకటయ్య మాట్లాడుతూ గ్రామ గ్రామాన కురుమ సంఘం కమిటీలు ఏర్పాటు చేసి కురుమల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 14 జులై మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్)2025 పీ ఆర్ టీ యు సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గొల్లపెల్లి మండలం చిల్వాకోడూరు గ్రామం ఉన్నత పాఠశాలలో ప్రారంభించిన పీ ఆర్ టీ యు జగిత్యాల జిల్లాప్రధాన కార్యదర్శి యాల్ల అమర్ నాథ్ రెడ్డి.ఈ సందర్భంగా పీ ఆర్ టీ యు జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీ ఆర్ టీ యు సంఘం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలియజేశారు.
భవిష్యత్తులో అన్ని రకాల జిపిఎఫ్, సరెండర్ , టి ఎస్ జి ఎల్ఐ. పెండింగ్‌బిల్లులుచెల్లించడానికిసంఘంరాష్ట్రప్రభుత్వానికిప్రాతినిధ్యం చేసిందన్నారు. అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో హెల్త్ కార్డులు వర్తించేటట్లు త్వరలో ఉత్తర్వులు విడుదలవుతాయని అన్నారు. 2024 సంవత్సరం నవంబర్ నెలలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ విడుదల చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సంఘం ప్రాతినిధ్య%ూ% చేసిందన్నారు . 2024 డీఎస్సీ ఉపాధ్యాయులకు అక్టోబర్ 10వ తేదీ నుంచి వేతనాలు చెల్లించే విధంగా ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి ఆధ్వర్యంలో పీ ఆర్ టీ యు సంఘ ప్రాతినిధ్యం మేరకు ఉత్తర్వులు విడుదల కావడం జరిగిందన్నారు . ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ కు సంబంధించిన ఉత్తర్వులు ప్రభుత్వ నిబంధన మేరకు జీవో.25,11 లకు అనుగుణంగా సర్దుబాటు చేయాల్సిందిగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం పాఠశాల విద్యా సంచాలకులకు ప్రాతినిధ్య చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో పీ ఆర్ టీ యు గొల్లపల్లి మండల అధ్యక్షులు రాయి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దేవేందర్., రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చెన్న కరుణాకర్, సంధి శ్రీనివాస్ రెడ్డి, అయిల్నేని రత్నాకర్ రావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రశాంతి, జిల్లా కార్యదర్శి నరేందర్ లక్ష్మణ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## పెండెం సోమయ్య జ్ఞాపకార్థంగా నిత్యావసర సరుకులు అందజేత

జులై 14 మనసాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త తొర్ర విష్ణు వారి సతీమణి వాణి దంపతులు జనగామ జిల్లా దేవరుప్పుల మండలం సీతారామ పురంలోని ప్రేమసదనం అనాధ వృద్ధ శరణాలయంలో తొర్ర విష్ణు మామా కీర్తిశేషులు పెండెం సోమయ్య జ్ఞాపకర్థంగా నిత్యావసర సరుకులను అందజేశారు,ఈ సందర్భంగా తొర్ర విష్ణు మాట్లాడుతూ ప్రతి మనిషి తన స్థాయి తగ్గట్టుగా ఎంతో కొంత దానం చేయాలని అదే మనతో పుణ్యం అని అన్నారు,ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,




## పాత కక్షలతో పథకం ప్రకారం హత్య చేయడానికి ప్రయత్నించిన ముగ్గురు నిందితుల అరెస్ట్

### రామకృష్ణాపూర్ ఎస్సై జి. రాజశేఖర్

మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 14.కత్తితో, కర్రతో దాడి చేసి చంపే ప్రయత్నం చేసిన ఇద్దరు వ్యక్తులను, ఒక మహిళను అదుపులోకి తీసుకున్న రామకృష్ణాపూర్ పోలీసులు.వివరాల్లోకి వెళ్లగా...రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కొత్త తిమ్మాపూర్ లో నివాసం ఉండే దుర్గం వెంకటేష్ అనే వ్యక్తి, అదే గ్రామానికి చెందిన కొమ్మ సంతోష్ అను వ్యక్తితో గతంలో ట్రాక్టర్ల విషయంలో చాలా సార్లు గొడవలు జరగగా, ఆ విషయాన్ని మనసులో ఉంచుకొని తేది:-13-7-2025 రోజున సంతోష్ తన భార్యతో కొత్త తిమ్మాపూర్ లోని పోషమ్మ గుడికి వచ్చినప్పుడు అతనితో గొడవపడి, బూతులు తిట్టి, నిన్ను ఈ రోజు ఎలాగైనా చంపుతానని బెదిరించి, రాత్రి 10:00 గంటలకు సంతోష్ కు కాల్ చేసి ఇంటికి పిలవడంతో అతను వెంకటేష్ ఇంటికి రాగానే వెంకటేష్ తండ్రి అయిన దుర్గం రాయపోశం ఒక కర్రతో సంతోష్ తల మీద కొట్టగా, వెంకటేష్ ఇంట్లో నుండి కత్తి తేవడంతో, వెంకటేష్ తల్లి శారద సంతోష్ కాళ్ళు గట్టిగా పట్టుకొగా వెంకటేష్ కత్తితో సంతోష్ ను కడుపులో, వీపులో, పొడువగా కడుపు, వీపు,చేతులకు గాయాలు అయ్యాయని, ఈ దాడికీ పాల్పడిన వెంకటేష్ ను అతని తండ్రిని,తల్లిని, అదుపులోకి తీసుకోని కేసు నమోదు చేసి, మంచిర్యాల కోర్టు లో హాజరు పరిచి రిమాండ్ కు తరలించామని పట్టణ ఎస్సై జి. రాజశేఖర్ తెలిపారు.




## తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ కవితకు బహిరంగ క్షమాపణ చెప్పాలి:

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పట్ల తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహిస్తారనిగుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మేడి లింగయ్య,పోలేపల్లి యాదయ్య,మైదాసు లింగస్వామి లను గుర్రంపోడు పోలీసులు సోమవారం ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా బీ ఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణలో ఆడబిడ్డని బతుకమ్మలా గౌరవిస్తాం,ఆడపిల్లని ఆదిపరాశక్తిగా పూజిస్తూ తల్లిగా చెల్లిగా పూజిస్తూ ఎంతో గౌరవిస్తాం.పూజించే సాంప్రదాయం ఉన్న తెలంగాణలో ఆడ బిడ్డపై నోటికి వచ్చినట్టు అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటని అన్నారు.ఒక బీసీ బిడ్డవి అయి ఉండి బీసీ ల కోసం పోరాడుతున్న ఎమ్మెల్సీ కవితపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం పట్ల బీసీ సమాజం నిన్ను క్షమించదని అన్నారు. తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్క ఆడబిడ్డకు తీన్మార్ మల్లన్న బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, ఇంకొక ఆడబిడ్డ జోలికి పోకుండా నీకు తగిన బుద్ధి తెలంగాణ ఆడబిడ్డలు చెప్తారని హెచ్చరించారు.ప్రజాస్వామ్యంలో ఇలాంటి వ్యాఖ్యలకు తావు లేకుండా వెంటనే ప్రభుత్వం, మహిళా కమిషన్ స్పందించి కఠిన చర్యలు తీసుకుని సంస్కృతిని కాపాడాలని అన్నారు.చింత పండు నవీన్ నువ్వు వెంటనే కవిత కి క్షమాపణ చెప్పాలన్నారు, ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆపదలో ఉన్న కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామానికి చెందిన కందుకూరి బాలరాజ్ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మరణించాడు.ఈ విషయం తెలుసుకున్న నంది వనపర్తి మాజీ సర్పంచ్ డాక్టర్ రాజు నాయక్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి, కుటుంబ సభ్యులకు 15వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలరాజ్ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని, గ్రామంలో ఆపదలో ఉన్న కుటుంబాలకు విఆర్ ఫౌండేషన్ ద్వారా ఎల్లప్పుడు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యంజాల చంద్రకాంత్, యాచారం మండలం బిఆర్ఎస్వి ప్రధాన కార్యదర్శి వర్త్యావత్ గణేష్ నాయక్ ,సీనియర్ నాయకులు రాందాస్, కొంగరి బిక్షపతి,యంజాల ఈశ్వరయ్య,యంజాలయాదయ్య,మూలి జంగయ్య,గుండ్రపల్లి బుగ్గరాములు,యంజాల వెంకటేష్,మూలి రాజు,యంజాల రాములు, పంది సురేష్,పంది వంశీ తదితరులు పాల్గొన్నారు.




## గుర్రంపోడు మండలంలో పీఆర్టీయు సభ్యత్వ నమోదు కార్యక్రమం

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:పీఆర్టీయు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్, పత్రిక ఉపసంపాదకులు కాలం నారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జాన్ రెడ్డిల ఆధ్వర్యంలో గుర్రంపోడు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్, కేజీబీవీ పాఠశాలలు మండలంలోని నడికూడ, చేపూరు,పాల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల యందు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పీఆర్టీయు సంఘం బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పీ ఆర్ టీయు గుర్రంపోడు మండల అధ్యక్షుడు ఎండీ గౌస్,ప్రధాన కార్యదర్శి వద్దిరెడ్డి మధుసూదన్ రెడ్డి,జిల్లా అసోసియేట్ కిరణ్ కుమార్,జిల్లా సంఘ బాధ్యులు, మండల బాధ్యులు తీగల యాదయ్య,మోపూరి భద్రారెడ్డి, వలిశెట్టి సత్యం అజ్మత్ అలీ తదితరులు పాల్గొన్నారు.



## కప్పపహాడ్ గ్రామానికి బస్సులు సమయాన్నికి నడపాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కప్పపహాడ్ గ్రామానికి బస్సులు సమయానికి నడపాలని సోమవారం రాస్తారోకో చేసి ధర్నా నిర్వహించారు. ఈ సంధర్భంగా సిపిఎం గ్రామ కార్యదర్శి జంగిలి ప్రభుదాస్ మాట్లాడుతూ.. గతంలో బస్సు రెగ్యులర్ వచ్చేదని అన్నారు. సమయానికి బస్సు గతంలో 8 గంటలకు వచ్చే బస్సు ఇప్పుడు 8 గంటల 30 నిమిషాలకు రావడం జరుగుతుందన్నారు. అర్ధగంట లేటు కావడంతో స్కూల్ విద్యార్థులు, ఉద్యోగస్తులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణమే పాత పద్ధతిలో కప్పపహాడ్ కు వచ్చే ప్రతి బస్సు సమయానికి బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియేడల ఇబ్రహీంపట్నం బస్సు డిపో ముందు పెద్ద ఎత్తున ఆందొళన కార్యక్రమం చేపడుతామని హేచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి జంగిలి ప్రభుదాస్, శాఖ కార్యదర్శి పల్లపు విగ్నేష్, సిపిఎం నాయకులు సురేష్, నర్సింహా, నారాయణ, సంజీవ,ఎస్ ఎఫ్ ఐ నాయకులు వంశీ, వినయ్,గ్రామ ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## తొర్రూర్మండల దళితజర్నలిస్టుల నూతన కమిటీ ఎన్నిక...

### మండల అధ్యక్షులు గా వేర్పుల మహేష్, కార్యదర్శి గా బందు మహేందర్...

మన సాక్షి గొంతుక /తొర్రూరు జూలై 14.మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటుచేసిన దళిత జర్నలిస్టు ఐక్యవేదిక సమావేశానికి ముఖ్యఅతిథిగా గౌరవ అధ్యక్షులు పస్తం సైదులు ఆధ్వర్యంలో 13 మందితో దళిత జర్నలిస్టుల నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది అనంతరం గౌరవ అధ్యక్షుడు సైదులు మాట్లాడుతూ.. మాదిగ జర్నలిస్టులు ఐక్యంగా ఉండాలని దళిత జర్నలిస్టుల సమస్యలపై అనునిత్యం పోరాడుతూ దళిత జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తూ, పరిష్కారం కానీ దళిత జర్నలిస్టుల సమస్యల కొరకు పోరాటాలు నిర్వహించాలని రానున్న రోజుల్లో దళిత జర్నలిస్టులు లకు అక్రిడేషన్ మరియు డబల్ బెడ్రూంల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దళిత జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వారు తెలిపారు. అనంతరం నూతన మండల కమిటీని ప్రకటించారు మండల అధ్యక్షులుగా వేర్పుల మహేష్, ప్రధాన కార్యదర్శిగా బందు మహేందర్, కోశాధికారిగా పస్తం సాంబ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బంద్ శ్రీధర్, వెల్తురు పూర్ణచందర్, జిలకర రాజు, పంతం సురేందర్, రాయిశెట్టి ఉపేందర్, రామ్మూర్తి , చెడిపాక పోల్ రాజు , మంగళపల్లి నాగరాజు , వేల్పుగొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలి

### డిసిసిబి చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య కమిషనర్ అమరేందర్ రెడ్డి


మన సాక్షి గొంతుక ప్రతినిధి తుర్కయంజాల్:ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని డీసీసీబీ చైర్మన్, టె స్కాబ్ వైస్ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య అన్నారు. సోమవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్ప దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ సత్తయ్య మున్సిపల్ కమీషనర్ అమరేందర్ రెడ్డి తో కలిసి మొక్కలను నాటారు. అనంతరం అయన మాట్లాడుతూ వాతావరణ సమతుల్యతకు మొక్కలు ఎంతో దోహదపడుతాయని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం వైస్ చైర్మన్ కొత్త రాం రెడ్డి, తురుకయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుమాజీ కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ, అయ్యప్ప దేవస్థానం కమిటీ సభ్యులు నర్సింహ, అశోక్ గౌడ్, శ్రవణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు హాస్పిటల్స్ దోపిడీని అరికట్టాలి

-నిబంధనలు పాటించని హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలి

-రంగారెడ్డి జిల్లా ప్రజావాణిలో కలెక్టర్ కు వినతిపత్రం

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి జగన్



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: రంగారెడ్డి జిల్లాలో విచ్చల విడిగా ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ ఫీజుల దోపిడిని అరికట్టాలని డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. తదనంతరం డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి జగన్ మాట్లాడుతూ..రంగారెడ్డి జిల్లాలో ప్రైవేటు కార్పోరేట్ హాస్పిటల్స్ యొక్క ఫీజుల దోపిడీ విచ్చలవిడిగా కొనసాగుతుందని, ప్రజల యొక్క అవసరాన్ని అవకాశంగా తీసుకొని లక్షలు సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. అవసరంలేని టెస్టులు మెడిసిన్ పేరుతో విచ్చలవిడిగా డబ్బులు దండుకుంటున్నారు. అనవసరమైన ఆపరేషన్లు చేస్తూ ప్రజల యొక్క ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. ప్రైవేటు డయాగ్నొస్టిక్ సెంటర్లపై అధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉండాలన్నారు. అనుమతుల్లేని డయాగ్నొస్టిక్ సెంటర్స్ వెంటనే మూసివేయాలన్నారు. కొన్ని హాస్పిటల్స్ లో అర్హత లేని డాక్టర్స్ తో వైద్యం చేయించడం వల్ల రోగులు ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు అనేకం ఉన్నాయని గుర్తు చేశారు. ఇలాంటి సందర్భాల్లో జిల్లా వైద్యాధికారులు కఠినంగా వ్యవహరించి సంబంధిత హాస్పిటల్స్ ను సీజ్ చేయాలని అన్నారు. కానీ వైద్యాధికారులు నామమాత్రపు కంటి తుడుపు చర్యలతో సరిపెడుతున్నారని, దీనివలన ప్రైవేటు కార్పొరేటు హాస్పిటల్స్ తమ ఇష్టారాజ్యంగా ప్రజలను దోచుకుంటున్నారని అన్నారు. నిబంధనలను పాటించని హాస్పిటల్స్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పిప్పాల శివశంకర్, చెనమోని రాఘవేందర్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు గజ్జల మహేష్, ఆవుల వినోద్, సొప్పరి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 15 జులై 2025



## ఘనంగా మంగళంపల్లి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు...

మన సాక్షి గొంతుక /తోరూర్ జూలై 14.తొర్రూర్ మండలం మాజీ జెడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్ జన్మదిన%శీ% సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ తొర్రూర్ మండల, పట్టణ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో తోరూర్ పట్టణ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, తొర్రూర్ పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాజీ ఎన్నమనేని శ్రీనివాసరావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు రాయి శెట్టి ఉపేందర్, గుగులోతు శంకర్, తూర్పాటి రవి ,పేర్ల జంపా, బోలగాని వెంకన్న, ధర్మారపు నాగన్న, ధరావత్ బాలు, గట్టు నవీన్, బిఆర్ఎస్ తొర్రూర్ సోషల్ మీడియా అధ్యక్షులు యర్రం రాజు, గడ్డం సృష్టి తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతీ ఒక్కరికీ అభివృద్ధి సంక్షేమ ఫలాలు





స్టేషన్ ఘన్‌పూర్/ చిల్పూరు, జూలై 14, (మన సాక్షి గొంతుక) : అర్హులైన పేదలందరికీ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందుతాయని మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం చిల్పూర్ మండల కేంద్రంలోని వరలక్ష్మి గార్డెన్స్ లో చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు. 20మంది కల్యాణ లక్ష్మి 20లక్షల 02వేల 320 రూపాయలు, 27మంది సిఎంఆర్ఎఫ్ 8లక్షల 34వేల రూపాయలు, మెత్తం 47మంది లబ్ధిదారులకు 28లక్షల 36వేల 320రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఒక్క చిల్పూర్ మండలంలో ఇప్పటివరకు 288మంది లబ్ధిదారులకు సుమారు 2కోట్ల 88లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజలకు ఉపయోగపడే పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళ్తుందని అన్నారు. మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయల గ్యాస్ సబ్సిడీ, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలను అందిటున్నట్లు వెల్లడించారు. పేద వర్గాల ఆకలిని గుర్తించి వారికీ కడుపు నిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో రేషన్ షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులకు 13వేల 500కోట్ల ఖర్చుతో 3కోట్ల 10లక్షల మందికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పేదలందరికి ఇల్లు ఇవ్వాలనే సంకల్పంతో ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 4లక్షల 50వేల ఇళ్ల నిర్మాణానికి 22వేల 500కోట్లు ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులతో పాటు కేవలం 9రోజులలోనే 64లక్షల మంది రైతుల ఖాతాలలో 9వేల కోట్ల రూపాయలను రైతు భరోసా పథకం ద్వారా జమ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. 25లక్షల మందిరైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ, సన్నాలకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. మండల కేంద్రంలో తహసీల్దార్, ఎంపీడివో కార్యాలయాలను నిర్మించుకోబుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మల్ రెడ్డి రంగారెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి అబ్దుల్లాపూర్ మెట్టు:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఒక ప్రయివేటు కార్యక్రమం నిమిత్తం సోమవారం మధ్యాహ్నం రామోజీ ఫిల్మ్ సిటీ కి విచ్చేసిన సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తో కలసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి స్వాగతం పలికిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి.

# సుబ్లేడు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలి అని మంత్రి కి వినతి పత్రం..




తిరుమలాయపాలెం మన సాక్షి గొంతుక న్యూస్ ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాల ప్రజానీకం మండల కేంద్రానికి రావాలంటే 15 కిలోమీటర్ల నుండి 35 కిలోమీటర్లు వరకు ప్రయాణం చేయవలసి వస్తుంది. అని అయినా పాలనా సౌలభ్యం లభించక ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారు అని. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి గ్రామ అఖిలపక్ష నాయకులు వినతి పత్రం అందజేశారు .సోమవారం మండలంలోని వివిధ గ్రామాలలో. పలు అభివృద్ధి కార్యక్రమాలో మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి. పర్యటించారు ఈ క్రమంలో సుబ్లేడ్ గ్రామంలో. గ్రామంలో పర్యటించిన మంత్రికి ఆ గ్రామ అఖిలపక్ష నాయకులు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సుబ్లేడు గ్రామమునిజాం పరిపాలన నుండి రెవెన్యూ కేంద్రంగా( పిరక) గా సుమారు 100 గ్రామాలకు కూడలి కేంద్రంగా విలసిల్లినది సుబ్లేడ్ గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి హాస్టల్స్ పోలీస్ స్టేషన్ పోస్ట్ ఆఫీస్ పశుల దావకాన మొదలగు అన్ని కార్యాలయాలు అందుబాటులో ఉండేవి. అని ఈ గ్రామం ప్రస్తుతం పాలకుల నిరాధారణకు గురై అభివృద్ధికి ఆ మెడ దూరములో ఉన్నది. అని తెలిపారుఅప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రతి రెవెన్యూ( పెరక) ప్రతి కూడలి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించి ప్రజల ముంగిట్లోకి పాలన అనే నినాదంతో తాలూకా వ్యవస్థను రద్దు చేశారు తిరుమలాయపాలెం మండల పరిధిలోని అనేక మారుమూల గ్రామాలు సుదూర ప్రాంతంలో ఉన్న మండల కేంద్రానికి చేరుకోవటానికి చాలా వెయ్య ప్రయాసాలకు లోన్ అవుతున్నారు అధికారులు కూడా ఈ పెద్ద మండలంలో వారి కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయలేకపోతున్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ . స్పెషల్ చీఫ్ సెక్రటరీ . రెవెన్యూ సిసిఎల్ఏ వారికి లిఖితపూర్వకంగా మండల పునర్విభజనకు లిఖితపూర్వకంగా నివేదికలు పంపి ఉన్నాము అని తెలిపారు. ఈ గ్రామానికి చెందిన స్వర్గీయ శ్రేయబుల్లాఖాన్ ప్రముఖ పాత్రికేయుడు హిమ్రోజ్ పత్రికా ఎడిటర్ ను హైదరాబాద్ నాటి నిజాము గుండాలచే హత్యగావించబడ్డాడు ఇంతటి చరిత్ర కలిగిన సోయాబుల్లాఖాన్ గ్రామము సుబ్లేడు ఈ గ్రామమునకు అత్యంత సమీపంలో ఉన్న ఏలు వారి గూడెం. బీరోలు. బచ్చోడు మేడదపల్లి మొదలుకొని సోలిపురం కాకరవాయి నిజాయితీపురం వరకు రెండు వైపులా ఉన్న గ్రామాలు సుమారు 40000 వేలు పైచిలుకు జనాభా గలిగి 20 గ్రామపంచాయతీలకు అందుబాటులో ఉన్న సుబ్లేడును ఎలాంటి జాప్యం లేకుండా మండల కేంద్రంగా ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజానీకానికి పాలనాపరమైన సౌలభ్యాన్ని అందించేందుకు ప్రభుత్వానికి సిఫారసు చేసి ప్రజలు ఎదుర్కొంటున్న అసౌకర్యాన్ని తొలగించవలసిందిగా. మంత్రి గవినతి పత్రం సమర్పించడం జరిగింది అని తెలిపారు . ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు.బొబ్బిలి భరత్ చంద్ర,భూక్య వీరన్న నాయక్, వసపంగు వీరన్న, వనవాసం నరసింహారెడ్డి, గండమల్ల సుందర్, కూరపాటి విజయకుమార్, కామల్ల వీరయ్య, మెట్టు ఆంజనేయులు, గంధసిరి సత్యం, గుంజ ఎలమంద, తాళ్ల మల్లయ్య,కంచం వీరన్న, పోలే పొంగు బాలరాజు, తంగల రమేష్, పోలపొంగ ముత్తయ్య, భట్టి సూర్యనారాయణ, గంధసిరి నారాయణ బోనగిరి రమేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు,



## మేడిపల్లి నుండి తాడిపర్తి వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని మేడిపల్లి నుండి తాటిపర్తి వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించాలని తొలగించకపోతే ఇబ్రహీంపట్నం నుండి తాడిపత్రి వరకు నడిచే బస్సు నిలిపివేస్తామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి చెట్ల కొమ్మలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు . గతంలో పిల్లిపల్లి నానక్ నగర్ మధ్యలో ఆర్టీసీ బస్సు బైక్ ఢీకొని రోడ్డు ప్రమాదంలో ఒకరు చనిపోవడం తెలిసిన విషయమే. మేడిపల్లి నుంచి యాచారం మధ్యలో రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ బస్సు బైక్ ఢీకొని ఒకరు మృతి చెందారు. అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేసి ప్రజలకు మేలు చేయాలని కోరుతున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో పలు కుటుంబాలు బలి కావలసి వచ్చింది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఆదిభట్ల: రామోజీ ఫిలిం సిటీ కి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసిన టిపిసిసి సభ్యులు, ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# బోనకల్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట





మన సాక్షి గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి మంద అశోక్నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మరం ప్రారంభించిన డివిజనల్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు బోనకల్ మండల పరిధిలోని రాపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ వారు రైతుల యొక్క సహకారంతో పొలం బాట నిర్వహించారు పొలం బాట యొక్క ముఖ్య ఉద్దేశాన్ని రైతులకు వైరా డివిజనల్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు, వైరా అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కిరణ్ కుమార్ వివరించారు. డివిజనల్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతుల పొలాల్లో విద్యుత్ వైర్లు వేలాడుతున్న, విద్యుత్ స్తంభాలు వంగిన ,విద్యుత్ ట్రాన్స్ఫార్మరాలు కాలిపోయిన ఈ ప్రక్రియ నిరంతరం ఉంటదని రైతులు విద్యుత్ శాఖ వారి యొక్క సహకరిస్తూ మీ యొక్క సమస్యలను పరిష్కరించుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ బోనకల్ ఏఈ మనోహర్ రావినూతల లైన్స్పెక్టర్ నరసింహారెడ్డి ,మోటమర్రి లైన్స్పెక్టర్ పి రవికుమార్ అసిస్టెంట్ లైన్మెన్ అర్జున్ అన్మాండ్స్ సురేష్ రమేష్ ఇఆర్టి గణేష్ రైతులు చావ రవి తాళ్లూరు పుల్లయ్య,పారుపల్లి నాగేశ్వరావు, కట్ట సంజీవరావు, గుడిద కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమద్ భాగవతం పార్ట్-1 షూటింగ్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




మన సాక్షి గొంతుక ప్రతినిధి అబ్దుల్లాపూర్మెట్:రామాయణం, మహాభారతం కథలు ప్రజలకు గొప్ప స్ఫూర్తినిచ్చినందున, సమతుల్య విధానంతో సోమవారం శ్రీమద్ భాగవతం సినిమా నిర్మాణాన్ని చేపట్టడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.సోమవారం రామోజీ ఫిల్మ్ సిటీలో శ్రీమద్ భాగవతం పార్ట్-1 సినిమా నిర్మాణ షూటింగ్ను ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, 40 సంవత్సరాల క్రితం రామాయణ సీరియల్లను చిత్రీకరించి టెలివిజన్లో ప్రసారం చేసిన రామానంద్ సాగర్ ఒక చిరస్మరణీయ వ్యక్తి అని, ఆ సీరియల్ సమయంలో ఎవరూ రోడ్లపై ఉండేవారు కాదని, అందరూ ఆ సీరియల్ చూసేవారని గుర్తు చేసుకున్నారు. ఆ సినిమాను చిత్రీకరించిన రామానంద్ సాగర్కు సంబంధించిన మోతీసాగర్, అమృత్ ఆకాష్ లు ఈ రోజు రామోజీ ఫిల్మ్ సిటీలో మహా భాగవతం పార్ట్-1 సినిమా నిర్మాణాన్ని చిత్రీకరించడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. రామాయణం సీరియల్ లాగానే ఈ భాగవతం మహాభారత చిత్రం కూడా అందరి ప్రశంసలు పొంది విజయవంతంగా ముందుకు సాగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చిత్రానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని వేళలా అన్ని సహాయ, సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. రామోజీ ఫిల్మ్ సిటీ అద్భుతమైన చిత్రాలను నిర్మించడంలో అంతర్జాతీయ స్థాయిలో కూడా మంచి పేరు తెచ్చుకుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేంరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు, సుప్రీంకోర్టు న్యాయమూర్తి చలమేశ్వర్,భగవత్ ఫిల్మ్ ప్రొడక్షన్స్ మోతీసాగర్, అమృత్సాగర్ చోప్రా, ఆకాష్సాగర్, రామోజా ఫిల్మ్ సిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుక లో ప్రెస్ క్లబ్




ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి డబ్ల్యూ జే ఐ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ముస్తాబాద్ ఎస్సై చిందం గణేష్ సార్ జన్మదిన వేడుక



# అమ్మవారికి చీరె,సారె సమర్పణ

మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్ మల్యాల మండలం ముత్యంపేట పోచమ్మ అమ్మవారికి కొండగట్టు గిరి ప్రదిక్షణ ప్రారంభికులు సురేష్ ఆత్మరామ్ అర్చకులు ముత్యంపేట, మల్యాల ఊరు పోచమ్మ దేవి లకు ఆషాడం సందర్భంగా చీర, కనుము, ఓడి బియ్యం, గాజులు, అందించగా వాటిని ఆలయాలలో సమర్పించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ దారం ఆది రెడ్డి, కొండబత్తిని అనిల్ కుమార్, తాటిపాముల జగదీశ్వర్, కాటుపల్లి శ్రీనివాస్, జీవన్, సాయి, రాజేశం, తదితరులు పాల్గొన్నారు

# నూతన పేరెంట్ కమిటీ సభ్యుల ఎన్నిక



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి మండల కేంద్రం లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో తల్లిదండ్రులకు సమావేశం నిర్వహించి,వారి సమక్షంలో నూతన పేరెంట్ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. పేరెంట్ కమిటీ చైర్మెన్ గా %+%. పవన్ కుమార్, వైస్ చైర్మన్ గా %ూా%. రఘుపతి, ప్రధాన కార్యదర్శి గా %ఎ%. రమేష్, సంయుక్త కార్యదర్శి గా %ూ%. యాదమ్మ, నిర్వహణ కార్యదర్శిగా %ూ%. నర్సింలు, ట్రెజరీగా %ూా%. దేవరాజు, మరియు సభ్యులుగా %ఎ%. నిషా, బి. మహేందర్, %ఎష్ట్ర%. లతా, %ఎ%. శేఖర్, %ూ%. ప్రభాకర్, బి. సరోజ, %దీ%. విజయ్,%వీ%. రాజు, %ఎష్ట్ర% శ్రీనివాస్...గౌరవ సలహదారులుగా %+%. రాజలింగం, %ఖ%. శేఖర్ లను ఎన్నికొవడం జరిగింది...మాజీ పేరెంట్స్ కమిటీ చైర్మన్ %ూ%. వెంకన్న ని మరియు కమిటీ సభ్యులను అభినందించి,వారు పాఠశాలకు గత రెండు సవత్సరాలు అందించిన సేవలను గుర్తించి... వారందరిని సన్మానిచడం జరిగింది.... ఇట్టి కార్యక్రమంలో పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్,ఉపాధ్యాయులు మరియు సిబ్బంది, తల్లితండ్రులు పాల్గొని నూతనంగా ఎన్నికైన సభ్యులను అభినందించారు. మరియు నూతన కమిటీ సభ్యులందరూ కూడా పాఠశాలకు అందుబాటులో ఉండి, పాఠశాల అభివృద్ధికి తొడ్పాడుతూ, ఉత్తమ ఫలితాలు సాధించడానికి తగిన సహాయ సహకారాలు అందించాలని కోరడమైనది.

## కోరుట్ల ఎస్ఐ చిరంజీవిని ఘనంగా సన్మానించిన

# డాక్టర్ పేట భాస్కర్




మన సాక్షి గొంతుక కోరుట్ల జులై 14:కోరుట్ల నూతన ఎస్ఐ చిరంజీవిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ అనంతరం ఘనంగా సన్మానించారు. సోమవారం కోరుట్ల పోలీస్ స్టేషన్ లో ప్రజా సంఘాల జేఏసీ నాయకులతో ఎస్ఐ ని కలిసి ఘనంగా సన్మానించిన పేట భాస్కర్ మాట్లాడుతూ పట్టణంలో, మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యువతను ప్రజలను సమన్వయం చేయాలని ఈమధ్య కోరుట్లలో క్రైం పెరగడం వల్ల ప్రజల్లో భయాందోళనలు పెరుగుతున్నాయని వాటిని అదిగమించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు బండారి శంకర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలిశేట్టి గంగారెడ్డి,జిల్లా సలహాదారు వెంకటేశ్వరరావు, నియోజకవర్గ అధ్యక్షులు సుతారి రాజేందర్, డివిజన్ నాయకులు పాతర్ల నర్సయ్య, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల సందడి





మన సాక్షి గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండలం బోనకల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో బోనకల్ ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మంద రామ లక్ష్మి అశోక్ దంపతులు మరియు మంద లక్ష్మి నాగేశ్వరరావు దంపతుల గృహాలకు గ్రామ సెక్రెటరీ తుల రాజేశ్వరి, వర్క్ ఇన్స్పెక్టర్లు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు మరియు పిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ తోట జనప్రియ కుమార్ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు మరిదు శీను కాంగ్రెస్ నాయకులు సంజీవరావు గూడా నర్సయ్య శాస్త్రి గ్రామశాఖ నాయకులు అంతోటి వెంకటేశ్వర్లు,మోర్ల వంశీ,జ్వాల, గోపాలరావు,మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు రాయల ప్రభావతి మంద రేఖ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలు వద్దు.... పంచాయతీ లెక్కలు తేల్చండి



మన సాక్షి గొంతుక/ బుగ్గారం గ్రామ పంచాయతీ లెక్కలు తేల్చి దోషులందరిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకునే దాకా బుగ్గారం సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వహించ వద్దని సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ కు సీనియర్ ఉద్యమకారుడు, తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆ విజ్ఞాపన పత్రం అందుకున్న జిల్లా కలెక్టర్ వెంటనే జిల్లా పంచాయతీ అధికారి సి.హెచ్. మదన్ మోహన్ ను పిలుచుకొని ప్రజావాణి వేదికగా తగు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం చుక్క గంగారెడ్డి విలేఖరులతో మాట్లాడారు. బుగ్గారం గ్రామ పంచాయతీలో కోటికి పైగా నిధులు దుర్వినియోగం అయ్యాయని పేర్కొన్నారు. పంచాయతీ అధికారులు అవినీతికి పాల్పడి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.క్రిమినల్ కేసులు నమోదు చేసి, ప్రత్యేకంగా నిధుల దుర్వినియోగం ను పరిశీలించి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని 2024 డిసెంబర్ 6న లోకాయుక్త జారీ చేసిన ఆర్డర్ ను, 2025 మార్చి 10న జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆదేశాలను కూడా పంచాయతీ అధికారులు తుంగలో త్రొక్కారని ఆవేదన వ్యక్తం చేశారు.నియమ నిబంధనలను అనుసరించి సమగ్ర విచారణ చేసి, తగు చర్యలు తీసుకుంటూ నివేదిక సమర్పించాలని 2024 సెప్టెంబర్ 11న అప్పటి అదనపు కలెక్టర్ బి. గౌతమ్ రెడ్డి జిల్లా పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఉత్తర్వులను కూడా భే ఖాతర్ చేశారని ఆరోపించారు.సమాచార కమీషన్ ఇచ్చిన 18 ఆర్డర్లను, జిల్లా కలెక్టర్ ఆర్టీఐ ఆదేశాలను సైతం జిల్లా పంచాయతీ అధికారులు లెక్క చేయడం లేదన్నారు.లోకాయుక్త ఆర్డర్ ను జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ ఉత్తర్వులను, జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాలను, సమాచార కమీషన్ తీర్పులను కూడా ధిక్కరించి, చట్టాలను, వారి విధులను, వారి బాధ్యతలను కూడా ఉల్లంఘించిన జిల్లా, డివిజనల్, మండల పంచాయతీ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే%ౌ%, మా బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంలో బాధ్యులందరి మీద మా (చుక్క గంగారెడ్డి) పిర్యాదు మేరకే... పోలీస్ అధికారులతో.. "క్రిమినల్ కేసులు" నమోదు చేయించి, దుర్వినియోగమైన ప్రజా ధనం మొత్తం రికవరీ చేయాలని కోరారు. "ప్రత్యేక నిఘా విభాగం" అధికారుల ద్వారా బుగ్గారం ప్రజా క్షేత్రంలో%ౌ% బహిరంగ సభ ఏర్పాటు చేసి జి.పి. నిధుల లెక్కలు బహిర్గతం చేసి, "తగు కట్టుదిట్టమైన సమగ్ర విచారణ జరిపించి" వాస్తవాలను వెలికి తీసి, పూర్తి దుర్వినియోగాన్ని బయట పెట్టి బాధ్యులందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి పరిస్థితులు భవిష్యత్ లో మరెక్కడా కూడా జరుగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కు చుక్క గంగారెడ్డి 20 అంశాలతో కూడిన విజ్ఞప్తి చేశారు.అప్పటి దాకా మా "బుగ్గారం గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు" నిర్వహించ వద్దని ప్రత్యేకంగా తమరిని వేడుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కు అందజేసిన వినతి పత్రం లో చుక్క గంగారెడ్డి పేర్కొన్నారు.లేని పక్షంలో రానున్న ఎన్నికల సమయంలో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హై కోర్టు ను ఆశ్రయించి "ఎన్నికలపై స్టే ఆర్డర్" తెస్తామని చుక్క గంగారెడ్డి స్పష్టం చేశారు.